క్లుప్తంగా

తణుకులో అల్లూరి శత వర్ధంతి



తణుకులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

తణుకు: అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని తణుకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసిన బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు కొండా శ్రీనివాస్‌తో పాటు సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామన మునిస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కొరు వెంకటేశ్వర్లు ధనాల అప్పారావు, చింతపల్లి నాగేశ్వరరావు, గొల్లపల్లి అంబేద్కర్, అనుకుల రమేష్, ముప్పిడి సుబ్బయ్య, నాగార్జున పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

తాడేపల్లిగూడెం : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగింది. గూడెం నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు మంగళవారం నాటికి 86 శాతం పోలయ్యా యి. మంగళవారం 827 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమ, మంగళవారం రెండు రోజుల్లో 1,800 మంది ఓట్లు వేశారు. మొత్తం 2,078 మంది ఓటర్లు కోసం ఐదు పోలింగ్ బూత్‌లను కోడే వెంకట్రావు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.

'గూడెం'లో ఈదురు గాలులతో వర్షం

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో మంగళవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత కొనసాగింది. మధ్యాహ్నం 2గంటల నుంచి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో గత పది రోజులుగా ఎండ తీవ్రతకు ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఈదురు గాలులకు సేదతీరారు. సాయంత్రం 4 గంటల మొదలుకొని ఒక మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. పట్టణంలోని ప్రధాన రహదారులు తడిసి ముద్దయ్యాయి. నాలుగు రోజులపాటు ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ
- కుంచనపల్లి, ఇటుకులగుంట, అమృతవరంల్లో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



కుంచనపల్లి గ్రామంలో మాట్లాడుతున్న కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మరోసారి నన్ను గెలిపించి, మరోసారి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ కోరారు. మంగళవారం మండలంలోని కుంచనపల్లి, ఇటుకులగుంట, అమృతపురం, లింగారాయుడిగూడెం, దంగడర్ర, ఉప్పరగూడెం, తాళ్లపాలెం, మాధవరం, జగన్నాథపురం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పుడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురామ్‌నాయుడు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పానుకుమాటి శేషులత, వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, ఎమ్పీటీసీలు నార్ని రవికాంత నాగేశ్వరరావు (నాగులు), మార్లపూడి సుబ్బారావు, వీరమళ్ల వెంకన్న, సర్పంచ్‌లు దండే కనకబాబు, ఎలిపే గాంధీ, ఉండ్రాజవరపు చంద్రిక, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, సొసైటీ చైర్మన్లు గుమ్మళ్ల తాతారావు, వెలిశెట్టి నరేంద్రకుమార్, నాయకులు తాడేపల్లి మోషే, కనుపూరి ఉదయభాస్కర్, ఉర్ల నవీన్, చిన్నం సురేష్, ముద్రగడ లలితకుమారి, నీలపాల రామన్న, కారింకి వీర్రాజు, కొట్టు నాగేంద్ర, గుండుమోగుల బలుసులరావు, యాతం సత్యనారాయణ, తారమట్ల శ్రీనివాస్, చిట్టూరి బాపన్న, అద్దాల గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన వారిని మర్చిపోవద్దు

తణుకు అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల మేలు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అల్లుడు దిలీప్ కుమార్, కోడలు కారుమూరి కీర్తి అన్నారు. తణుకు 3వ వార్డులో దిలీప్‌కుమార్, 23, 26 వార్డుల్లో కీర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొని తణుకు అసెంబ్లీ అభ్యర్థిగా కారుమూరి వెంకట నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా ధ్యక్షురాలు నూకల కనకదుర్గ, డాక్టర్ దాట్ల సుందర రామరాజు, చోడే గోపికృష్ణ, చిట్టూరి రత్తయ్య, శీలం త్రిమూర్తులు, రంభ నాగేశ్వరరావు, వై.రామకృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు అండగా వైఎస్సార్ సీపీ

తణుకు టౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలు ఓట్లేసి గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు కోరారు. మంగళవారం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథంలో పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి ఆయన ఓట్లను అభ్యర్థించారు. తణుకు ఎమ్మెల్యేగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నరసాపురం ఎంపీ గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తేతలిలో వైఎస్‌స్రా్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తణుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, భూపతిరాజు రామకృష్ణంరాజు, వలవల కిషోర్, భీమచంద్రరావు, దాసరి అనంద్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు



తణుకులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి కోడలు కీర్తి

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

పెంటపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ, అభివృద్ధి సాధ్యపడుతుందని పెంటపాడు ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు తెలిపారు. మంగళవారం పెంటపాడులో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ దాసరి హైమావతి, దేవాబత్తుల నాగమణి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం అభివృద్ధికి కొట్టు సత్యనారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కొట్టు సత్యనారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లమిల్లి అంజిరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, నల్లమిల్లి గాంధీరెడ్డి, బండారు నాగు, బస్సుల రెడ్డి, ఆడిటర్ దాసరి శ్రీనివాస్, శివారెడ్డి, పాలూరి సాయిరాం, యూత్ అధ్యక్షుడు కొవ్వూరి బాస్కరరెడ్డి, ఎస్సీ నాయకులు దేవాబత్తుల బాబి, ఏఎంసీ డైరెక్టర్లు సలుమూరి ప్రకాష్, కర్రి వరహాలరెడ్డి, కర్రి ప్రియాంకరెడ్డి చదలవాడ శ్రీనివాస్, బండారు రాంబాబు, ఉండ్రాజవరపు గోపి, రెడ్డి సంఘ సభ్యులు, నల్లమిల్లి అప్పిరెడ్డి, ఎస్సీ, బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

● ఇదీ మార్పు



గ్రామ సచివాలయం



దర్శిపర్రులోని రైతుభరోసా కేంద్రం



పట్టణ ఆరోగ్య కేంద్రం



వెల్‌నెస్ సెంటర్

చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేసే అవకాశం లేదు . గ్రామాల్లోను, పట్టణాల్లో సేవలు వాకిట ముంగిటకు చేరువయ్యాయి. గ్రామసచివాలయాల నుంచి మిల్క్ చిల్లింగ్ కేంద్రాలు , ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులు అందుబాటులోకి వచ్చాయి. ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సారథ్యంలో మార్పు స్పష్టంగా కనపడుతోంది.రెండు మండలాలలో 47 గ్రామ సచివాలయాలు, 47 ఆర్‌బీకెలు, 34 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటయ్యాయి.

- తాడేపల్లిగూడెం

ఆటో డ్రైవర్లకు అండగా వైఎస్సార్ సీపీ

ఇరగవరం: ఆటో డ్రైవర్లుకు అండగా వైఎస్సార్ సీపీ ఉంటుందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో మంగళవారం ఆటో డ్రైవర్లు, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆకాంక్షకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లుకు అందరి జీవనోపాధికి భరోసా కల్పిస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో ఉచిత ప్రయాణం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. భవిష్యత్‌లో మరింత మేలు జరిగేలా ప్రతి ఒక్కరి కోసం సీఎం జగన్ మరింత భద్రత కల్పిస్తారు అన్నారు. రానున్న ఎన్నికల్లో మీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు మీద వేసి ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరమల్లు ఫణీంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుపు అనిల్, నాయకులు వడ్డే మార్కేండేయులు పాల్గొన్నారు.



రేలంగిలో మంత్రి కారుమూరిని అభినందిస్తున్న, ఆటో డ్రైవర్లు

వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

తణుకు టౌన్: మండలంలో వడదెబ్బ కారణంగా ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలి మృతి చెందిన సంఘటన తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మండపాక గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న విడివాడ రత్తయ్య మంగళవారం పని చేసే చోటే స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే ఆస్పత్రికి తరలించే లోపే రత్తయ్య మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీనితో సమాచారం అందుకున్న ఎంపీడీవో డీ శ్రీలత, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్యాంకుమార్‌లు మృతి ఇంటికి వెళ్లి మృతుని వివరాలు, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, సందర్శించి తమ సంతాపం తెలిపారు.